తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి





# యాదాద్రి స్వామివారిని దర్శించుకున్న ఏపీ మంత్రి విశ్వరూప్



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని బుధవారం ఏపీ రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ కుటుంబ సభ్యులతో విచ్చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అద్దాల మంటపం వద్ద అధికారులు అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.

# రాజాపేటలో జాతీయ భాష హిందీ దినోత్సవం



**రాజాపేట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** జాతీయ భాష హిందీ దినోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపేటలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు మాట్లాడుతూ జాతీయ భాష హిందీ యొక్క గొప్పతనం, ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. సమావేశంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గవ్వల రాములు ఉపాధ్యాయులు చిందం మహేష్, సంజీవులు , జానయ్య , రాధిక , రోహిణి , శ్రీనివాస్, రవీందర్ , ప్రభాకర్, విష్ణు, రాజు , నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీమంత్రి పుట్టినరోజు వేడుకలు



**పెన్ పహాడ్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి 68వ పుట్టిన రోజు వేడుకలను మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యే గా దామోదర్ రెడ్డి గెలవడం ఖాయమని కేంద్రంలో, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిన్నని కోటేశ్వరరావు, నాయకులు దింగరి సైదులు, పెద్దపోలు వెంకటేశ్వర్లు, ఆర్తి కేశవులు, బిట్టు వీరయ్య, మామిడి జనాకిరాములు, బిట్టు కోటేశ్వరరావు, దింగరి మురళయ్య, గోపాగాని శ్రీనివాసు, యువ నాయకులు పెద్దపోలు సునీల్, రామయ్య, మధు, వీరయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆత్మకూర్ ఎస్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మాజీ మంత్రి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల పరిధిలో రామన్నగూడెం గ్రామంలో బుధవారం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దామోదర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లెడ మాధవరెడ్డి. తెలుకల గోపాల్ రెడ్డి. మెట్టు జాన్ రెడ్డి. నాగిరెడ్డి, బొప్పని శ్రీనివాస్, అఖిల్,ఉపేందర్, గణేష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పాఠశాల స్థాయిలో హింది నేర్చుకోవాలి

**ఆత్మకూరు ఎస్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఆత్మకూరు ఎస్ మండలకేంద్రం లోని మోడల్ స్కూల్ లో బుధవారం ఘనంగా జాతీయ హిందీ భాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాటలు, ఉపన్యా సం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ బి.శ్రీను అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే హిందీ భాషను నేర్చుకోవాలని కోరారు. హిందీ ఉపాధ్యాయులు యండి జహీర్ బాబా మాట్లాడుతూ ప్రభుత్వం హిందీ భాషను రెండవ తరగతి నుండే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ కె రజాక్, కె.గురుచరణ్,మహేష్, కృష్ణవేణి, గీతాంజలి, సుచరిత, శిల్ప, ఉమామహేశ్వరి, ఉసేన్ బీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపుః ఎంపిపి



**డిండి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు పేర్కొన్నారు. బుధవారం మండలములోని వావిల్ కోల్ ప్రాథమిక పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన అమ్రాజు నిరంజన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి చేతుల మీదుగా కుర్చీలు, యూనిఫాం, టై బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోవానిలో కోల్ గ్రామ సర్పంచ్ దింతినేని దామోదర్ రావు, ఉప సర్పంచ్ చంద్రారెడ్డి, మండల విద్యాధికారి సౌమ్య నాయక్, ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, ఉపాధ్యాయులు రామారావు, శ్రీనివాసు, వరలక్ష్మి, రహీమా, అమరేందర్, రాము , గ్రామస్తులు సుధాకర్ రెడ్డి. మోహన్ రెడ్డి, వీరారావు, రాజు, శ్రీను, జహంగీర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళ్ళు



**ఆలేరు టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఆలేరు పట్టణ కేంద్రం లో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించరు. ఈ సందర్భంగా బడుగు జహంగీర్ మాట్లాడుతూ 1947 ఆగస్ట్ 15న భారత దేశానికి స్వాతత్ర్యం వచ్చినప్పటికీ నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం కాలేదని, సెప్టెంబర్ 13,1948 లో ఇస్లామిక్ ఉగ్రవాద నియంత్ర నిజాం ఆకృత్యాలకు వ్యతిరేకంగా ఆపరేషన్ పోలో సైనిక చర్య చేపట్టి తెలంగాణను నిజాం రాక్షస పాలన నుండి విముక్తి చేసిన వ్యక్తి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మరిస్తు ఆయన చిత్ర పటానికి పూల మాల వేయటం జరిగిందని తెలిపారు. నేటి నుండి సెప్టెంబర్ 17 వరకు బిజెపి ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టి నాటి తెలంగాణ విమోచన దినోత్సవం గురించి రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శులు పులిపలుపుల మహేష్, కటకం రాజు జిల్లా నాయకులు తునికి దశరథ ఉపాధ్యక్షులు జెట్ట సిద్దులు, పగడాల శ్రీనివాస్,ఎలగందుల రమేష్, కల్లెం రాజు కార్యదర్శి వడ్డెమాన్ రాము బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పేరపు ఆనంద్ జిల్లా కార్యవర్గ సభ్యులు కంతుల శంకర్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పూల హనుమంత్ సీనియర్ నాయకులు తోట మల్లయ్య, పత్తి రాములు, కమిటీకారి క్రిష్ణ,మార్రెడ్డి నర్సింహా రెడ్డి, బిక్షపతి,సిద్దులు,చిట్టిమిళ్ల సిద్దులు, కటకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధరలను పెంచి పేదల నడ్డివిరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు: బీర్ల





**ఆలేరు టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ధరలను పెంచి పేదలతో ఆడుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని , ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బంద్రు శోభారాణి అన్నారు. బుధవారం ఆలేరు మున్సిపాలిటీ 2 వార్డు సాయిగూడెం నుండి కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంఛార్జి బీర్ల అయిలయ్య భారత్ జోడో పాదయాత్ర మూడవ రోజుకు చేరుకుంది. కొలనుపాకలో ప్రారంభం అయిన గ్రామ గ్రామన పాదయాత్ర మూడవరోజు సాయిగూడెం, ఆలేరు పట్టణం, బహాదూర్ పేట, మంతపురి, శర్బనపురం వరకు కొనసాగింది. ముందుగా ఆలేరు సాయి బాబా ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బంద్రు శోభారాణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలేరు పట్టణంలో ప్రతి వార్డులలో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అయిలయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం కొరకు ప్రభుత్వంపై పోరాటం చేయడానికే పాదయాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి దళితుడని చెప్పిన కేసిఆర్ హామీని నిలబెట్టుకోకపోయాడని అన్నారు. ఋణమాఫీ ఊసెగరని టిఆర్ ఎస్ పార్టీ రైతుల చేతిలో చావుదెబ్బ తినడం ఖాయమన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఎటుపోయిందని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఏవని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలు చేసిన పథకాలు అధికారంలోకి రాగానే అమలు చేస్తామని అన్నారు. అటు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటుపోతూ అన్నింటి పై ధరలను పెంచి పేద ప్రజలకు అన్యాయం చేస్తుందని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్లో ఉన్న రాష్ట్రం అప్పుల తెలంగాణగా మార్చిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదింపే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ప్రధానకార్యదర్శి మల్లెల శ్రీకాంత్,యూత్ నియోజకవర్గం ప్రధానకార్యదర్శి కర్రే అజయ్, బంద్రు జహంగీర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి లక్ష రూపాయల చెక్కు అందజేత

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన గొల్లూరి స్వామి తండ్రి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముందస్తుగా ఎల్ఓసి లక్ష రూపాయల చెక్కును బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పాండు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు స్వామి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**పేద ప్రజలకు అండగా సిఎం కెసిఆర్**

**బీబీనగర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన ఆడెపు పద్మ ఆడెపు మల్లేష్ 20000/- వేలు మరియు వాకిటి కృష్ణా రెడ్డి 60000/- వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి బువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన చెక్కులను టిఆర్ఎస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్లు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు.

# ఆదివాసీ గిరిజన సమ్మేళనం..రండి తరలి రండి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్



**సూర్యాపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** జిల్లాలో తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాలు ఈ నెల 16 నుండి 18 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో వజ్రోత్సవాలలో నిర్వహణలో భాగంగా 17-9-2022 ఎన్టీఆర్ స్టేడియం హైదరాబాదు నందు జరిగే బహిరంగ సభ, ముఖ్యమంత్రి సందేశం.. ఆదివాసి గిరిజన సమ్మేళనం.. రండి.. తరలి రండి..పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాలలో గల గిరిజన ప్రాంతాలలో అలాగే ముఖ్య కూడలల్లో గోడపత్రికలను గ్రామ పంచాయతీ సిబ్బందిచే అంటించాలని అలాగే గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎక్కువగా ప్రభావితం అయ్యేలా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేపట్టే కార్యక్రమాలలో జిల్లా అధికారులు సమర్థవంతంగా కలసి పనిచేయాలని ఈ స దర్భంగా సూచించారు.

# చెరువుకు గండి వృదవుతున్నా నీరు



**పెన్ పహాడ్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్న గారే కుంట తండా గ్రామంలో కొత్త కుంట చెరువు కు ఆ గ్రామానికి చెందిన చెరువు కింది భాగంలో ఉన్న రైతుల పొలాలు మునగి పోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు చెరువుకు గండి పెట్టి అలుగును పగులగొట్టడంతో పంట పొలాల మీదుగా నీరు వృధాఔతుంది. చుట్టుప్రక్కల పొలాల రైతుల వరి పంటపై ఇసుకమేట దిబ్బలగా మారి నీటి ప్రవాహానికి పొలాలు కొట్టుకు పోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను నింపి తండాలలో చివరి భూములకు సాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం చెరువులను పూడిక తీసి నింపుతూ, మారుమూల ప్రాంతాల్లో గిరిజన రైతుల భూములన్నీ సాగులోకి తీసుకురావాలని సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుంటే, మరో ప్రక్క కాపాడవలసిన రైతాంగ మే సొంత ప్రయోజనాల కోసం చెరువుకు గండి పెట్టడం గమనార్హం సంబంధిత అధికారులు కల్పించుకొని ఇలాంటి నీటి దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యార్థులకు రాగిజావ పంపిణీ



**బీబీనగర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే శ్రీ ఫైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి చిన్నరావలపల్లి భట్టుగూడెం గ్రామాల్లోని పాఠశాలల్లో అల్పాహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాగిజావను పిల్లలకు అందించే కార్యక్రమాన్ని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు గోరకంటి బాలచందర్, ఎంపీటీసీ కొలను సత్యమని, బ్రాహ్మణపల్లి సర్పంచ్ సురకంటి సత్తి రెడ్డి, చినరావులపల్లి సర్పంచ్ బక్కన్న బాలమణి శ్రీనివాస్, భట్టుగూడెం సర్పంచ్ గగ్గిలపల్లి మాధవి పురుషోత్తం, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపసర్పంచులు, వార్డ్ సభ్యులు, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి బీరువా బహుకరణ:



**బీబీనగర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండలం కొండమడుగు గ్రామంలోని అంగనివాడి కేంద్రంలో బీరువా అవసరమని తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి బుధవారం బీరువాను అందజేశారు. అనంతరం పిల్లలకు అల్పాహారంగా బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రహిమున్నిస బేగం, నాయకులు బండమిది శ్రీరామ్ గౌడ్, కడెం అశోక్, గండ్ల బాలరాజు, ఉటికొండ శ్రీను, రామిడి మాధవరెడ్డి, కడెం కిరణ్ కుమార్, బర్మా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చట్టంలో జరిపిన సవరణలు హర్షణీయం




**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** హైదరాబాద్ తెలంగాణ మున్సిపల్ చేర్మెన్ చాంబర్స్ లో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్,మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ లకి కృతజ్ఞతలు తెలిపి వారి చిత్రపటాలకు మున్సిపల్ చేర్మెన్స్ చాంబర్స్ చేర్మెన్, అన్ని మున్సిపాలిటీల చెర్మెన్స్ పాలాభిషేకం చేశారు. గతంలో వున్న 2019 చట్టం ప్రకారంగా 3సంవత్సరాలకు అవిశ్వాసం వుండగా దీనిని 4సంవత్సరాలకు చాట్టసవరణ చేసినందుకు తెలంగాణ మున్సిపల్ చేర్మెన్స్ చాంబర్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ చేర్మెన్స్ చాంబర్స్ రాష్ట్ర కార్యదర్శి ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ మాట్లాడుతూ, శాసనసభ లో చేసిన చట్ట సవరణలకు ఆమోదం తెలిపిన ప్రతిఒక్క గౌరవ శాసన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల్లో అభివృద్ధి పనులు కుంటు పడకుండా దూర దృష్టితో గౌరవ మంత్రి, ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం ఒక శుభపరిణామం ఈ నిర్ణయం తో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్మెన్‌ల సంగం అధ్యక్షులు వెన్ రెడ్డి రాజు,, వైస్ ఛైర్మన్ మంజుల,, రాష్ట్ర ప్రధానకార్యదర్శి సత్యం,, రాష్ట్ర కార్యదర్శి ఎరుకల సుధాహేమెందర్ గౌడ్,, వెంకట్,, నర్సయ్య,, శిరీష,, స్వప్న,, సుష్మ, అన్ని మున్సిపాలిటీల చేర్మెన్స్ పాల్గొన్నారు.

# ఘనంగా రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**నాగారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** నాగారం మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య ఆధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో వేసిన పునాది రాయి. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు ఉన్నప్పుడు నిరసన శిలాఫలకం వేసిన నాయకుడని. వైయస్ ముఖ్యమంత్రి అయిన తర్వాత శ్రీరామ్ సాగర్ పూర్తి చేయించిన ఘనత దామోదర్ రెడ్డి కి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ భావజాలాన్ని నర నారన ప్రవహించుకున్న నాయకుడని. నల్లగొండ జిల్లాలో టైగర్ గా కాంగ్రెస్ శ్రేణులు ప్రేమగాపిలుచుకుంటారని. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన చరిత్ర దామోదర్ రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎ లా మాకంటి సోమయ్య. మాజీ ఎంపిటిసి నాతి పద్మా వీరమల్లు. కన్నబోయిన వెంకట భిక్షం. పంది సీను. నాతిమధు. కదారు సత్తయ్య. షేక్ వలి. దశరథ. కొమ్ము యాకస్వామి. మల్లపాక వెంకన్న. ఉపేందర్. ఈశ్వర్. ఇమ్రాన్. నాగేష్. తదితర కాంగ్రెస్ శ్రేణులుపాల్గొన్నారు

# కనీస వేతనం 15,600 ఇవ్వాలి

**నల్గొండ అర్బన్, సెప్టెంబరు 14,(ప్రభావవార్త:** నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ లో టెండర్ ప్రక్రియ వెంటనే పూర్తి చేసి కనీస వేతనం 15600 ఇవ్వాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నలగొండ యూనిట్ ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ ముందు టెండర్ ప్రక్రియ లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కాలపరిమితి ముగిసిన టెండర్లను రద్దుచేసి నూతన టెండర్ ప్రక్రియ చేపట్టి కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినప్పటికీ నలగొండ జిల్లా కేంద్ర హాస్పిటల్ లో గత రెండు నెలలుగా ప్రాసెస్ లో ఉంది అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. టెండర్ ప్రక్రియ జాప్యానికి కారణాలేంటో సూపరింటెంట్ తెలపాలని కోరారు. రాజకీయ నాయకుల ప్రమేయం ,తమ స్వార్థ ప్రయోజనాలు కోసం కార్మికులకు నూతన వేతనాలు రాకుండా అడ్డుపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కు రెండుసార్లు, సూపరింటెంట్ కి నాలుగు సార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఇలాగే జాప్యం జరిగితే పూర్తిగా పనులు బంద్ చేసి సమ్మె చేస్తామని హెచ్చరించారు. తక్షణమే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి కనీస వేతనం 15600, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, యూనిఫామ్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ ధర్నాలో యూనియన్ అధ్యక్షులు మునగ వెంకన్న, కార్యదర్శి చిన్నబోస్క నరేష్, కోశాధికారి మారం నాగమణి, ఉపాధ్యక్షులు పర్వతం రామయ్య, సహాయ కార్యదర్శిలు వల్కి లలిత ,కందుల అండాలు, సభ్యులు కట్ట ప్రవీణ్ ,అంబటి కృష్ణ, మామిడి నాగయ్య, యమునా, రమాదేవి, శోభ రాజు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

**నల్లగొండ అర్బన్, సెప్టెంబరు 14,( ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు 11వ పిఆర్సి పెండింగ్ ఏరియాస్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దిడ్డి కొమురయ్య భవన్లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు )ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021 జూన్ లో పిఆర్సి ప్రకటించినప్పుడు వెంటనే అమల్లోకి వస్తుందని తెలిపారని అన్నారు. 2022 జూన్ లోపిఆర్ సి ప్రకారం పెరిగిన వేతనాలను అమలు చేశారనిఅన్నారు. పెరిగిన వేతనాలు నెలకు 3600 వందల చొప్పున 11నెలలకు 40200 ప్రతి కార్మికుడికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పెరిగిన వేతనాలు కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 18 ఆదివారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ మహాసభ నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభకు మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ పట్టణ నాయకులు తీగల ఎల్లమ్మ పెరిక కృష్ణ ,పేర్ల సంజీవ, అనుసూర్య,స్వామి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సచివాలయనికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**నల్లగొండ అర్బన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి డా'బాబా సాహెబ్ అంబేద్కర్ పేరును పెట్టాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ అధ్యక్షత వహించిన మండల అధ్యక్షులు,మండల ఇంఛార్జిల సమావేశంలో ముఖ్య అతిథిగా వివేక్ పాల్గొని మాట్లాడారుటీ ఆర్ యెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నట్టుగా పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర పార్టీ తరపున కేంద్రానికి విన్నవించామని అన్నారు. ముఖ్యనీగా కెసిఆర్ దళితులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని కోరారు. దళిత బంధు పథకాన్ని మోసపూరిత ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టి దళితులను దారుణంగా మోసాగిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నాడని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ గెలుపు తధ్యం అన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా మాట్లాడుతూ హైదరాబాద్లో బండి సంజయ్ చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్ర కు అవరోధాలు సృష్టించే క్రమంలో బాల్క సుమన్ వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. దళిత సంఘాల ముసుగులో టిఆర్ఎస్ కార్యకర్తలను తీసుకువచ్చి గొడవలు సృస్టిస్తున్నారని ఇటువంటి చర్యలకు పాల్పడితే ఎస్సీ మోర్చా ఉరుకుండబోదని తగిన బుద్ధి చెబుతామన్నారు. బాల్క సుమన్‌కి దళిత నాయకుడుగా చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ను పలు అంశాలపై నిలదీయాలని చెప్పారు. దళితులను ముఖ్యమంత్రి ఎందుకు చేయలేదు దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వటం లేదో ,అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చాలని ఎందుకు అన్నారో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు ఎందుకు రావడం లేదు అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఎందుకు పెట్టడం లేదని అడగాలని అన్నారు. దళిత ద్రోహ చర్యలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రిని సమర్థించే మీకు బండి సంజయ్ యాత్రను ఆటంకం కలిగిస్తే ఎస్సీ మోర్చా ప్రతిఘటించి తగిన గుణపాఠం చెబుతామన్నారు. సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్సీ మోర్చా జిల్లా ఇంఛార్జి అంకురి నర్సింహ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్,బీజేపీ పార్లమెంట్ ఇంఛార్జి గార్లపాటి జితేంద్రకుమార్ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ యువమోర్చా యాదాద్రి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బీపంగి జగ్జీవన్ రాం చింతా ముత్యాలరావు మాస శ్రీనివాస్ కొమ్ము వెంకటయ్య బాకీ నర్సింహ శేపూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేడుకల ర్యాలీ, సభా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**తుంగతుర్తి , సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తుంగతుర్తిలో నియోజకవర్గ స్థాయిలో జరగనున్న జాతీయ సమైక్యత వజ్రోత్సవాల వేడుక ర్యాలీ, సభ ఏర్పాట్లను బుధవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ ఎస్పి రాజేంద్ర ప్రసాద్, లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో 15 వేల మంది పాల్గొననున్నట్లు తెలిపారు.16న, వజ్రోత్సవాల్లో జిల్లాలో ర్యాలీలు సభలు, 17న జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగర వేత, 18న జిల్లా కేంద్రంలో కళాకారులు స్వాతంత్ర సమరయోధులకు సన్మాన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మోహన్ రావు, డి.ఎస్.పి నాగభూషణం, డి ఆర్ డి ఎ పి డి కిరణ్ కుమార్, తాసిల్దార్ రాంప్రసాద్ ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్,, స్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్ఐ డానియల్ వివిధ శాఖల అధికారులు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ సీతయ్య, గుండ గాని రాములు , పాల్గొన్నారు

# జాతీయస్థాయిలో స్మార్ట్ విలేజి ప్రోగ్రాంకు ఎంపికైన నల్లు రామచంద్రారెడ్డి



తుంగతుర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ విలేజిస్ గ్రామపంచాయతీ ప్రోగ్రాంలో భాగంగా మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి జాతీయస్థాయి స్మార్ట్ విలేజస్ కు ఎంపికయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని 1700 పైగా ఉన్న గ్రామపంచాయతీలో పారిశుధ్యంలో స్వచ్ఛత తోపాటు గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసిన నలుగురు సర్పంచులను రాష్ట్రంలో ఎంపిక చేసింది. ఇందులో సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం గానుగుబండ మారుమూల గ్రామం ఉత్తమ స్వచ్ఛ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో ఈనెల 15, 16 తేదీల్లో జరిగే నేషనల్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు బయలుదేరారు. జిల్లాలో గతంలో ఈయన ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్నారు. గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు

# బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షులుగా వెంకటయ్య

**వేములపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**



వేములపల్లి మండల అధ్యక్షులుగా శెట్టిపాలెం గ్రామానికి చెందిన పల్లా వెంకటయ్య నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లా వెంకటయ్య మాట్లాడుతూ బీసీ సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అడుగుజాడల్లో నడుస్తూ బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి బీసీ సమస్యల కొనసాగే ఉద్యమాని న్ని ముందుకు తీసుకెళ్తానన్నారు. తన నియమకానికి కృషి చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు పోలగాని వెంకటేష్‌గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కులవృత్తులను ప్రోత్సహించడం కెసిఆర్ సంకల్పం

**-ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడం మన అదృష్టం: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**
**-ఫ్లోరైడ్ సమస్య సమస్య దేవుడు శాపం కాదు పాలకుల నిర్లక్ష్యం: మంత్రి జగదీష్‌రెడ్డి**



**మునుగోడు రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**
మునుగోడు మండల పరిధిలోని కృష్ణపురం గ్రామంలో ఉచిత చేప పిల్లల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జీవాలకు వాక్సినేషన్ ప్రారంభించి అనంతరం పెద్ద చెరువులో చాపలు విడిచారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం ఈ పచ్చదనం చూశాం. గత 30 సంవత్సరాలు ఈ ప్రాంతమంత కరువు ప్రాంతంగా ఉండేది. కెసిఆర్ ముందు చూపుతోనే మిషన్ కాకతీయ చెరువుల పూడికతీత ద్వారా భూగర్భ జలాలను పెంచగలిగినం అని అన్నారు. ఫ్లోరైడ సమస్య దేవుడు శాపం కాదు, పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రత్యేకించి మునుగోడు ప్రాంతంలో ప్రజలు తాగే నీళ్ల విషంతో వస్తున్నాయి. ఆ ప్రాంతమంతా నిర్మానుషం అవుతుందని చెప్పినా ప్రపంచ ఆరోగ్య సంస్థలు, ఐక్యరాజ్యసమితి చెప్పిన పట్టించుకున్నా పాపాన్న పోలేదు అన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఈ సంవత్సరం దేవరకొండ, మునుగోడు, నల్లగొండ జిల్లాలో ఒకటి అంటే ఒకటి కేసు నమోదు కాలేదని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి స్వతగ ప్రకటించడం జరిగింది గుర్తుచేశారు. పశుసంవర్ధక పాడి పరిశ్రమ, మత్స్య, సినిమాటోగ్రఫీశాఖ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కులవృత్తుల సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని ఎద్దేవా చేశారు. ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడం మన అదృష్టం అన్నారు. అడగకుండానే గొల్ల కురుమలకు గొర్లు, మత్స్యకార్లకు ఉచిత చేపలు, 24గంటలు ఉచిత కరెంట్, రైతుబంధు, వృద్దులకు రెండు వేల పదార్లు, వికలాంగులకు మూడు వేల పదార్లు, ఒక గుంట ఉన్న రైతుకు బీమా అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలంటే పెద్ద మనసు ఉండి ప్రజలకు సేవ చేయాలని గొప్ప సంకల్పం కలిగి ఉండాలని అన్నారు. కెసిఆర్ ఏ నిర్ణయ ం తీసుకున్నా ప్రజలు ఆశ్వీరదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్, షిఫ్ అండ్ గోట్ చైర్మన్ బాలరాజుయాదవ్, డాల్డా చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, బండా పురుషోత్తంరెడ్డి, మార్కెట్‌వైస్ చైర్మన్ జాజుల అంజయ్యగౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఏరుకొండ శ్రీనివాస్, మాదగోని రుషికేష్, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లూరులో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర ్పంచ్ పల్లెపంగు నాగరాజు

**నేరేడుచర్లరూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంది ంచిన దుస్తులను సర ్పంచ్ పల్లెపంగు నాగరాజు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమ ంత్రి విద్యార్థులకు దుస్తులు అందించడం అభినందనీయమన్నారు. హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో పాఠశాలలు మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వియ్యాల నర్సయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వరు ్లు, రామారావు, అంగన్‌వాడీటీచర్ భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేం ద్రంలో పోషక అభియాన్

**నేరేడుచర్లరూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంలోని ఫత్తేపురం గ్రామపంచాయితీ అంగన్వాడి కేంద్రంలో పోషక అభియాన్ కార్యక్రమం ద్వారా అక్షరాభ్యాసం, సామాహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని ఎంపిటిసి మండల రాజేష్ నిర్వహించారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు, ఐదేళ్లలోపు బాల బాలికలకు అన్ని పోషక విలువలు కలిగిన ఆహారం, అంగన్వాడీ కేంద్రంలో లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మల్లీశ్వరి, అంగన్వాడి టీచర్ సుమతి, సుజిత, కార్యదర్శి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిరెడ్డిగూడెంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం

**చింతపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



చింతపల్లి మండలపరిధిలోని సాయిరెడ్డిగూడెం గ్రామంలో నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఏరా ్పటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టా రు. ఈ సందర్భంగా పగడాల శ్రీ పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పడగాల ముత్తు అన్నదాన కార్యక్రమానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద యూత్ కమిటి పగడాల ముత్తు ను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముత్తు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని, యువకులు ఘనంగా ఉత్సా హంగా నవరాత్రి ఉత్స వాలు జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమన్నా రు. అదేవిధంగా స్వామి వివేకానంద యువజన సంఘం నాయకులు గణేష్ ఉత్స వాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా యువకులు పాల్గొనాలని కోరారు. ఈ సందర ్భంగా గ్రామంలో అన్నదాన కార్య క్రమం చేప ట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర ్పంచ్ కేశగోని రవీందర్‌గౌడ్, ఉత్స వ కమిటి సభ్యులు కె.బాల జంగయ్యగౌడ్, లక్ష్మణ్, మహేష్, శ్రీను, రవి, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**ఆలేరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**
ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త పారుపల్లి చందు పారుపల్లి భిక్షపతి మరణించారు. ఆ కుటుంబానికి బిజెపి మండల అధ ్యక్షులు దూసరి రాఘవేంద్ర సందర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. తక్షణ సహాయం నిమిత్తం సమకూర్చిన రూ.10 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మిట్టపల్లి భాస్కర్‌గౌడ్, జి.పరుశరాములు, పి.అరుణ్, భానుప్రసాద్, పరుశరాములు, భాస్కర్, శ్రీకాంత్, సతీస్, రమేష్, చందు, కిరణ్, ఉప్పలయయ , వెంకటేశం, ప్రశాంత్, శివ, ముకుందం తదితరులున్నారు.

# కుంట్లగూడెంలో దివీస్ స్కూల్ బ్యాగుల అందజేత

**చౌటుప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



చౌటుప్పల్ ప్రాంత అభివృద్ధితో పాటు విద్య, వైద్యం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని సర్పంచు మిర్యాల పారిజాత గోపాల్, ఎంపిటిసి తడక పారిజాత మోహన్‌లు అన్నారు. కుంట్లగూడెంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు దివీస్ యాజమాన్యం రూ.3.20 లక్షతో సమకూర్చిన నోటు పుస్తకాలు, బ్యాగులు, వాటర్ బాటిల్స్, షూజ్, సాక్స్, హార్లెక్స్ ప్యాకెట్లను వారు బుధవారం పాఠశాలల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. గ్రామ ప్రజల పక్షాన దివీస్ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రధానోపాధ్యాయులు జె.నాగయ్య, టి.వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# బిజెవైఎం ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



సెప్టెంబర్ 17న తెలంగాణ విమోదన దినోత్స వం చెంది 75 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా బిజెవైఎం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 17న పెరెడ్ గ్రౌండ్‌లో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల సందర్భంగా సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు నిర్వహించే వేడుకల సందర్భంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ అమరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. తెలంగాణ సాయుద పోరాట అమరుల ఆశయాల సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యర్కమంలో జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఉబ్బు వెంకటయ్య,కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, రామనగోని శంకర్, దూడల భిక్షం, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు భాస్కర్, ఆలె చిరంజీవి, చింతకింది కిషోర్, క్రిష్ణ, జక్కల రాజు, మానుక వెంకట్‌రెడ్డి, మునగాల రాజశేఖర్‌రెడ్డి, పాలెం వెంకటేశం, వినయ్‌రెడ్డి, పబ్బు వంశీ, సుధాకర్‌రెడ్డి, భాస్కర్, శరత్, రాజ్‌కుమార్; నరేష్, మలిగె రవి, సామ మహేందర్‌రెడ్డి, అరుణ్, విజయ్, వెంకట్‌రెడ్డి, గౌతమ్ తదితరులున్నారు.

# తాటిచెట్టుపైనుంచి పడి గీత కార్మికుడు హన్మంతు మృతి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం లింగారెడ్డిగూడెంకు చెందిన తూర్పునూరి హన్మంతు(50) బుధవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపైనుంచి పడి మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని పాల్వాయి శ్రవంతిరెడ్డి తక్షణ సహాయం కింద సమకూర్చిన రూ.10 వేలను మృతుని కుటుంబ సభ్యులను పరమార్శించి అందజేశారు. హన్మంతు కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో లందగిరి బీమయ్య, ఊదరి శ్యామ్, సుర్వి నర్సింహా, సుర్కంటి చిన్న వెంకట్‌రెడ్డి, వర్కాల రాములు, ఊదరి యాదయ్య, ఊదరి రాజు, రాచకొండ భార్గవ్, చెరుకు లింగస్వామి తదితరులున్నారు.

# బాదిత కుటుంబానికి చల్లమల్ల ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం చిన్నకొండూరుకు చెందిన తిగుళ్ల ఇస్తారి పాడిగేదె ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి తక్షణ సహాయంగా సమకూర్చిన రూ.20 వేల నగదును డిసిసి కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊదరి శ్యామ్, ఏదుళ్ల అరవింద్‌రెడ్డి, దోర్నాల శ్రీనివాస్, తిగుళ్ల చంద్రయ్య, చింతపల్లి వెంకట్‌రెడ్డి, గడ్డం సత్యం, దోర్నాల భిక్షపతి, బక్క కిషన్, మేకల రాజు, బోయ కృష్ణ, బక్క ప్రదీప్, మేకల భిక్షం, వెంకటేశం, శ్రీను, నర్సింహా, నరేష్ తదితరులున్నారు.

# ఉత్తమ గ్రామ పంచాతీలుగా తీర్చిదిద్దాలి : ఎంపిపి గుత్తా

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న పలు సమస్యలపై సమీక్షించారు. వావిళ్లపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులను పదేపదే డిప్యూటేషన్లపై పంపుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సర్పంచు జక్కర్తి పాపయ్య ఆరోపించారు. ఉపాధ్యాయులను తమకు తెలియకుండా డిప్యూటేషన్లపై పంపించవద్దని ఎంపిపి ఉమాదేవి సూచించారు. గ్రామ పంచాయతీలను ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవార్డులను పొందాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాసరాజు, ఎంపిడిఓ యాదగిరి, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

# చరిత్ర వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసి పోతారు: రంగారెడి

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



సాయుధ పోరాట చరిత్రను వ క్రీకరిసే ్త కాలగర్భంలో కలిసిపోతారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హెచ ్చరించారు. సాయుధ పోరాటంలో యూనియన్ సైన్యం చేత కాలి ్చ చంపబడ ్డ మిర్యాలగూడ మండలం తడకమళ ్ల గ్రామసు ్తలు కామ్రేడ్ దేవిరెడ ్డి చిన్న లక్ష్మినరి సింహ్మారెడ్డి, గూడ వెంకన్న కుటుంబీకులతో పాటు సిపిఎం సీనియర్ నాయకులు గట్టికొపు ్పల రాంరెడ్డి వారసులను సిపిఎం గ్రామశాఖ అధ ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాటా ్లడుతూ నిజాం నిరంకుశ పాలన జమీందారీ వ్యవస ్థ రదు ్ద భూమి కోసం, విముక ్తి కోసం తెలంగాణ ప్రజలు జరిపిన పోరాటాన్ని కులాల మధ్య పోరాటంగా బిజెపి చిత్రీకరించడం కుట్రపూరితమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ్ట జిలా ్ల నాయకులు వీరేపలి ్ల వెంకటేశ ్వరు ్ల, మండల కార్యదర్శి రవినాయక్, జిలా ్ల కమిటి సభ్యులు గౌతంరెడ్డి, మంగారెడ్డి, చౌగాని సీతారాములు, వెంకన్న, వరలక్ష్మి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# చేనేతల సంక్షేమం కోసం కృషి చేస్తా: కృష్ణ వేణి

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**
చేనేతల సంక్షేమం కోసం తనవంతు కృషి చేసా ్తనని జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటి ఉపాధ్యక్షురాలు యనగందుల కృష్ణవేణి అన్నారు. హైద్రాబాద్‌లోని ఎల్‌బినగర్‌లో స ్వకులశాలి భవన్ సముదాయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మాజీ పార్లమెంట్ సభ్యులు రాపోలు అనందభాస ్కర్, సంస ్థ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జునల చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు పేరొ ్కన్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్ల లను అందించాలి: ఎమ్మెల్యే భాస ్కర్‌రావు

**మిర్యాలగూడ అర ్బన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



సమాజానికి అరోగ్యవంతమైన పిల్ల లను అందించాలి ్సన బాధ్యత వైద్యులపై ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస ్కర్‌రావు అన్నారు. 15న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత ్సవాన్ని పురస ్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోస ్టర్ ్స అవిష ్కరించారు. అనంతరం అయన మాటా ్లడుతూ చిన్నారుల కడుపులో తయారయ్యే నులిపురుగుల వల్ల పిల్ల లో ్ల శారీరక ఎదుగుల తగ్గ రక ్తహీనత ఏర ్పడుతుందన్నారు.నులిపురుగుల నిర్మూలన కోసం ప్రతి ఒక ్కరూ అలె ్బండోజోల్ మాత్రలు చేసుకోవాలని కోరారు. అదిశగా వైద్య అరోగ్య సిబ ్బంది కృషి చేయాలని ఇంటింటికి తిరిగి మాత్రలు పంపిణీ చేయాలన్న ఎమ్మెల్యే అశా వర ్కర్లకు చీరలు పంపిణీ చేసా ్తరు. ఈ కార్యక్రమంలో మెడికల్ అఫీసరు ్ల డాక ్టర్ ప్రత్యూష్, డాక ్టర్ లక్ష్మిప్రసన్న, సూపర్‌వైజరు ్ల అశా వర ్కరు ్ల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోసం కలిసి కట్టుగా పోరాడుదాం:మున్సిపల్ చైర్మన్ భార్గ వ్




**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**
మిర్యాలగూడ జిల్లా సాధన కోసం ఐక్య పోరాటాలు సాగిద్దా ్దమని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గ వ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కాంప్లెక్ ్స ప్రాంగణంలో ఏరా ్పటు చేసిన మహాప్రతిజ్ఞలో అయన పాల్గొ ్గని మాటా ్లడుతూ జిల్లా ఏరా ్పటు డిమాండ్ చాలా రోజులుగా ఈ ప్రాంత ప్రజలో ్ల బలంగా ఉందని, ఇందుకోసం కలిసి కట్టుగా కృషి చేద్దా ం అన్నారు. ఇటీవల కొందరు రాజీనామాలు చేసే ్త జిల్లా వసు ్తందని అంటున్నారు అది సరైంది కాదన్నారు. ప్రత్యేక జిల్లా కోసం ఎమ్మెల్యే భాస ్కర్‌రావు ఇప ్పటికే సిఎం కెసిఅర్‌కి వినతిపత్రాన్ని అందించినటు ్ల పేరొ ్కన్నారు. జిల్లా సాధనకై రకరకాల వేదికల దా ్వరా పోరాటాలు సాగుతున్నాయని, వేరే ్వరుగా కాకుండా అందరూ ఒక ్కతాటిపైకి వచి ్చ ఒకే వేదికగా కృషి చేద్దా ్దమన్నారు. ఈ సమావేశంలో కౌని ్సలర్ ఉదయ్‌భాస ్కర్,నాయకులు అమృత సత్యం, ఉబ ్బపలి ్ల మధు, ఖాదర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో మరమ్మతులు చేపడుతున్న ఆలయ కమిటి చైర్మన్, డైరెక్టర్లు

**చింతపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లోని గ్రామ నడిబొడ్డున ఉన్న రామలింగేశ్వరస్వామి దేవాలయంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా శివాలయంలోకి మురుగునీరు చేరి ఉండటంతోపాటు భక్తులకు అంతరాయం కలగడంతో బుధవారం వెంకటేశ్వరస్వామిగుట్ట ఆలయ కమిటి చైర్మన్ మల్లోజు జగనాచారి,డైరెక్టర్ మాసా భాస్కర్ మంజుల, హరిప్రసాద్, కార్తీక్, రాజశేఖర్‌రెడ్డిలు దేవాలయాన్ని సందర్శించి మురికి కూపంతో నిండుకున్న చెత్త చెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా మూడు జిల్లాల కూడలి అయిన మాల్ విటినగ ర్‌లో శ్రీవెంకటేశ్వరస్వామి గుట్ట సమీపంలో రంగారెడ్డి జిల్లా నుండి వచ్చే మురికి నీటితో అపరిశుభ్రంగా మారడంతో గమనించిన చైర్మన్, డైరెక్టర్లు ఆలయంలో పూర్తిగా మురికి నీరు, చెత్తా చెదారాలు నిల్వ ఉండకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అదేవిధంగా పక ్కనే ఉన్న సంతోషిమాత అమ్మవారి దేవాలయ సమీపంలోని చెత్తను కూడా పూర్తిగా తొలగించారు. ప్రతి నిత్యం భక్తులతో రద్దీగా ఉండే దేవాలయానికి వచ్చి పూజలు నిర్వహించాలంటే భక్తులు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కోవలసి రావడంతో విషయం తెలుసుకున్న చైర్మన్, డైరెక్టర్లు వెంటనే ప్రక్షాళన కార్యక్రమం చేపట్టారు. గుడి వెనుక భాగంలో జెసిబి సహాయంతో మురికి కాలువను శుభ్రపరిచి భక్తులు దేవాలయానికి వచ్చేందుకు సకల సౌకర్యాలు సమకూరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ మల్లోజు జగనాచారి, డైరెక్టర్లు మంజుల భాస్కర్, హరిప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యశాలకు దారేది..

**– ఆస్పత్రి కనపడక వెనుదిరిగి పోతున్న రైతులు**
**– నిద్రావస్థలో అధికారులు, ప్రజాప్రతినిధులు**

**చింతపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



చింతపల్లి మండలకేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ఆవరణలో ఉన్నప్పటికీ పశువైద్య కేంద్రానికి మాత్రం దారికి ఇరువైపులా ఏపుగా చెట్లు పెరిగి దారి మూసుకుపోవడంతో వైద్యశాలకు వచ్చే పలు గ్రామాల రైతులు వెనుదిరిగి వెళ్లిపోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇదే ఆవరణలో ఎంపిడివో కార్యాలయం, పంచాయితీరాజ్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, ప్రభుత్వ ఆరోగ్యకేం ద్రం, రైతుసేవా సమితి, మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఉన్నప్పటికీ సంబంధిత పశువైద్యకేంద్రంలో పని చేసే వైద్యాధికారి కానీ, మండల అధికారులు గానీకానీ ఈ ఆస్పత్రివైపు కన్ను వేయకపోవడంతో రహదారి పూర్తిగా కంపచెట్లతో మూసుకుపోయి దర్శనమిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిసు ్తన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొర్రెలు, మేకలు, పశువులను ఆస ్పత్రికి తీసుకువచ్చిన రైతులకు వెటర్నరీ డాక్టర్ లేకపోవడంతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా చొరవ తీసుకొని వెటర్నరీ ఆస్పత్రి వెళ్లే రహదారిని బాగు చేసి రైతులకు సహకరించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# జాతీయ సమైకత్య వజ్రోత్స వాలను ఘనంగా నిర్వహించాలి

నల్లగొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:
ఈనెల 16 నుండి 18 వరకు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్స వాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ ఆదేశించారు. వజ్రోత్స వాల నిర్వహణపై బుధవారం ఆయన హైద్రాబాద్ నుండి రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్స వాలపై మంగళవారం ప్రభుత్వం స్పష్టంగా రెండు జీవోలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 16వ తేదీన జిల్లా కేంద్రంతో పాటు, ఆయా నియోజకవర్గ కేంద్రాలలో 15000మందికి తగ్గకుండా ర్యాలీ నిర్వహించాలని, ర్యాలీలో పాల్గొన్న వారందరికి అవసరమైన భోజనంతో పాటు, అన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. భోజనం సందర్భంగా ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈనెల 17వ తేదీన ఉదయం 9గంటలకు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు గ్రామపంచాయితీలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించాలని చెప్పారు. 18వ తేదీన జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్స వాల కోసం చేస్తున్న ఏర్పాట్లను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

